DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, అక్టోబర్ 29 2025

## ఇసుక ర్యాంప్ నిర్వాహకుల పై ఉక్కుపాదం మోపాలి

- ఎన్నిసార్లు హెచ్చరించిన అధికారుల తీరులో మార్పు ఏది..
- సంబంధిత అధికారులు ఏం చేస్తున్నట్లు..
- జిల్లా అధికారులారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఉపేక్షించం..
- ఇక్కడ ఉద్యోగం చెయలెకపోతే వెల్లిపొండి ప్రజల కోసం పనిచెసే అధికారులు వస్తారు..!
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సూర్య



మంగపేట అక్టోబర్ 28డీడీ 9వార్త

నిభందనలు పాటించని ఇసుక ర్యాంపుల పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు కుంజా సూర్య ప్రశ్నించారు.

2 లో



7 లో

## పోక్సో కేసులో వ్యక్తికి 20సం జైలు శిక్ష

- యువతిపై అఘాయిత్యం...
- బాధితురాలు ఫిర్యాదుతో కేసు నమోదు...
- తుది తీర్పు వెలువడించిన కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ జడ్జ్. అదనపు ఛార్జ్)



# ఇత్తడితో పుత్తడి దందా..

## మెరుపులే తప్ప నాణ్యత శూన్యం..

- ప్రతి ఆభరణం లోను కల్తీ మయమే..
- పేరుకే 24 క్యారెట్స్ హాల్ మార్క్ లో అంతా మోసమే..
- అడ్డగోలుగా దోచుకుంటున్న పసిడి వ్యాపారులు..
- నష్టపోతున్న సామాన్య ప్రజలు..
- ముడుపుల మాయలో సంబంధిత అధికారులు..

భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త):

కాదేది కల్తీకి అనర్హం.. అనే చందంగా బంగారాన్ని సైతం కల్తీ చేస్తూ కాసులు వెనకేసుకుంటున్నారు కొందరు బులియన్ మర్చంట్ వ్యాపారులు. పసిడి ధరలు ఆకాశాన్ని అంటుతున్న పైసా పైసా పోగేసి కొనుక్కోవాలనే ఆడపడుచులను దగా చేస్తున్నారు. ప్రతి వస్తువులను నాణ్యత లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని స్థితిలో సామాన్య ప్రజలు ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంగారం పేరుతో భారీ మోసాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లడవుతున్నాయి. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, ఇల్లందు పట్టణాలలో అధిక మోసాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ జ్యువెలరీ షాపులు, బులియన్ మర్చంట్లు నకిలీ పుత్తడి వ్యాపారంతో వినియోగదారులను మోసం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. 24 క్యారెట్స్ హాల్‌మార్క్ అని చెబుతూ ఇత్తడి, కాపర్, జింక్ వంటి ముడి పదార్థాలను కలిపిన మిశ్రమాన్ని బంగారంగా విక్రయిస్తున్న వ్యాపారులు అడ్డగోలుగా డబ్బు దోచుకుంటున్నారు. పరీక్షా కేంద్రాలు, హాల్‌మార్క్ సర్టిఫికేట్ల పై కూడా నకిలీ ముద్రలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో గ్రాము ధరకు మోసపోతున్న ప్రజలు తమ కష్టార్జిత ధనాన్ని పోగొడుతున్నారు. మెరుపులా మెరుస్తున్న ఆభరణాల వెనుక నాణ్యత మాత్రం శూన్యమని నిపుణులు చెబుతున్నారు.



2 లో

## తాగునీటి కోసం బిందెలతో ధర్నా

- ఇరవై రోజులుగా దాహార్తి తో అల్లాడుతున్న వాజేడు వాసులు
- బిందెలు, కుండలతో రోడ్డెక్కిన మహిళలు
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన
- మిషన్ భగీరథ పైపులు ఉన్నా నీళ్లు రావడం లేదు" అంటూ ఆవేదన



6 లో

## మాజీ మంత్రి హరీష్ రావు కి పితృవియోగం

- నివాళులర్పించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



6 లో

## అగ్ని ప్రమాదాల నివారణపై రాధ హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

- డివిజన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహణ!
- అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి - ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్



10 లో



# ఇత్తడితో పుత్తడి దందా..

## మెరుపులే తప్ప నాణ్యత శూన్యం..

- ప్రతి ఆభరణం లోను కల్తీ మయమే..
- పేరుకే 24 క్యారెట్స్ హాల్ మార్క్ లో అంతా మోసమే..
- అడ్డగోలుగా దోచుకుంటున్న పసిడి వ్యాపారులు..
- నష్టపోతున్న సామాన్య ప్రజలు..
- ముడుపుల మాయలో సంబంధిత అధికారులు..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (డీడీ9 వార్త)**

ప్రజల అవసరాన్ని అదునుగా చేసుకొని కొందరు పసిడి వ్యాపారస్తులు కల్తీ బంగారాన్ని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా శుభకార్యాల సమయంలో ఆర్థిక స్తోమత కలిగిన వారి కంటే సామాన్య ప్రజలే ఎక్కువగా నష్టపోతున్నట్లు గణంకాలు చెబుతున్నాయి. సామాన్య ప్రజలు పెద్ద పట్టణాలకు వెళ్లి బంగారు ఆభరణాలు తీసుకోకుండా స్థానికంగా ఉన్న వ్యాపారస్తులను నమ్ముతుండడంతోనే ఈ దోపిడీ జరుగుతుందని తెలియవస్తుంది. తీసుకున్న బంగారానికి నగదు విడతల వారీగా చెల్లిస్తుండడంతోనే ఈ నకిలీ బంగారం విక్రయాలు భారీగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆడబిడ్డలకు పెట్టుకున్న సొమ్ము కొన్ని రోజులకే కల్తీ జరిగిందని తెలిశాక ఏం చేయాలో తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ వ్యవహారం కాస్త ఆ కుటుంబాలలో విభేదాలను సృష్టిస్తున్నాయి. తీరా అంత జరిగిపోయాక వ్యాపారస్తుల్ని గట్టిగా ప్రశ్నించలేని విధంగా సామాన్య ప్రజలు మూగబోతున్నారు.

### నకిలీ ఆభరణాలను ఎలా గుర్తించాలి..!

బంగారం మార్కెట్ లో నకిలీ ఆభరణాలు, కల్తీ హాల్‌మార్క్ సర్టిఫికేట్లు పెరిగిపోతున్న తరుణంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నకిలీ



బంగారం సాధారణంగా ఇత్తడి, తామ్రం, జింక్ వంటి లోహాలతో కలిపి తయారు చేస్తున్నట్లు సమాచారం. వెలుపల మెరుపుగా కనిపించినా నాణ్యత మాత్రం తక్కువగా ఉంటుంది. నిజమైన బంగారాన్ని గుర్తించేందుకు కొన్ని ప్రధాన సూచనలు ఉన్నాయి.
హాల్‌మార్క్‌ను పరిశీలించేటప్పుడు బీఐఎస్ గుర్తింపు ముద్ర, క్యారెట్ నంబర్, సర్టిఫికేట్ వివరాలు తప్పనిసరిగా ఉండాలి. అదేవిధంగా రసీదు తీసుకునేటప్పుడు ప్రతి కొనుగోలుకు ప్యూర్‌నెస్ సర్టిఫికేట్, బిల్ తీసుకోవాలి. భారం, రంగు కచ్చితంగా పరిశీలించాలని అధికారులు చెబుతున్నారు. అసలైన బంగారం బరువుగా ఉంటుంది, ఎక్కువ మెరుపు లేదా పల్చని రంగు ఉంటే అనుమానించాల్సిందే. అంతేకాక మాగ్నెట్ టెస్ట్ చేసుకోవాలి ఎందుకంటే బంగారం మాగ్నెట్‌కు ఆకర్షించదు. ఆకర్షిస్తే అది నకిలీ అయి ఉండే అవకాశముంది.
ప్రామాణిక ల్యాబ్‌లో పరీక్ష చేయించి అనుమానం ఉంటే ప్రభుత్వ గుర్తింపు పొందిన అస్సాయింగ్ సెంటర్‌లో టెస్ట్ చేయించాలి. అప్పుడు బంగారం అసలు రూపు బయట పడుతుందని అధికారులు చెప్పుకొస్తున్నారు.

### పసిడి దుకాణాల పై అధికారుల పర్యవేక్షణ కరువు

బంగారం మార్కెట్ లో నకిలీ ఆభరణాలు, కల్తీ హాల్‌మార్క్ సర్టిఫికేట్లు పెరిగిపోతున్నా, అధికారుల పర్యవేక్షణ మాత్రం చాలా తక్కువగా ఉందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరాల్లో, పట్టణాల్లో అనధికార బులియన్ వ్యాపారాలు పదుల సంఖ్యలో నడుస్తున్నా, వాటి పై తనిఖీలు జరగడం అరుదుగా మాత్రమే జరుగుతోంది. కొంతమంది వ్యాపారులు తక్కువ నాణ్యత గల లోహాలను బంగారంతో కలిపి విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. బంగారం కొనుగోలు చేసే సాధారణ ప్రజలు నకిలీ హాల్‌మార్క్ ముద్రలను నమ్మి తమ కష్టార్జిత డబ్బును కోల్పోతున్నారు. నిపుణులు చెబుతున్నదేమిటంటే ప్రతి జిల్లాలో ప్రమాణిత పరీక్షా కేంద్రాలు, నిరంతర తనిఖీ బృందాలు ఏర్పాటు చేయకపోతే ఈ మోసాలు ఆగవని స్పష్టం చేస్తున్నారు.ప్రజలు కూడా బంగారం కొనుగోలు చేసే ముందు బిఐఎస్ హాల్‌మార్క్, సర్టిఫికేట్, బిల్ తప్పనిసరిగా పరిశీలించాలని సూచిస్తున్నారు.

# ఇసుక ర్యాంప్ నిర్వాహకుల పై ఉక్కుపాదం మోపాలి

**మంగపేట అక్టోబర్ 28డీడీ 9వార్త**

ఇటీవలకాలంలో ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో కొన్ని ఇసుక ర్యాంపుల్లో నిర్వాహకులు నిభందనలు ఉల్లంగించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఎక్కడపడితే అక్కడ రోడ్లపై లారీలను నిలుపుతూ ప్రజలకు ఇబ్బందికర పరిస్తితులు కలిగిస్తున్నారని, దీనివలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంతో మంది గాయపడి, ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. మీ లాభార్జన కోసం మా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు అనుమతికి మించి ఎక్కువ లారీలను తెచ్చి అక్రమాలకు తెరలేపుతున్నారని వార్తలు కూడా వస్తున్నాయని ఇన్ని జరుగుతుంటే జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు. నిద్ర పోతున్నారా లేదా ఒప్పందాలు చేసుకున్నారా?? అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నేను ఎన్ని సార్లు హెచ్చరించినా అధికారుల్లో, కాంట్రాక్టర్లలో మార్పు రావడం లేదని అన్నారు. మా జిల్లా



ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఎంతటి వారైనా సరే ఇక ఉపేక్షించేది లేదని అన్నారు. రోజుకు ఎన్ని లారీల పర్మిషన్ ఉంది, మీరు ఎన్ని లారీలకు ఇస్తున్నారు, ఇవ్వాల్సిన వాటికంటే ఎక్కువ లోడింగ్ జరుగుతుందా, ఎందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది, ఇంత జరిగి ప్రభుత్వానికి ప్రజల్లో చెడ్డపేరు వస్తుంటే మీరు ఏం చేస్తున్నారు అంటూ సంబంధిత అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసారు. మీకు ఇక్కడ ఉద్యోగం ఇబ్బంది అనిపిస్తే వేరొక చోటుకు వెళ్లండి, మా ప్రజలు ఇబ్బంది పడుతుంటే మీరు ఎం చేయలేకపోతున్నారు అంటూ ఒకింత అసహనం వ్యక్తం చేసారు. ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడితే మేము చూస్తూ ఉరుకోము అన్నారు. మా ప్రజలు పడే బాధ మీకు కనబడటం లేదు, మీరు పర్మిషన్లు ఇచ్చి కూర్చుంటున్నారు రోడ్లపై ఇబ్బందులు పడేది మా జిల్లా ప్రజలే కదా నిబంధనలు అతీక్రమించి వేల సూర్య పేర్కొన్నారు లారీలు రోడ్డుపై బైటాఇస్తుంటే ఏం చేస్తున్నారు? సమస్యకు పరిస్కారం చూపాల్సిన ఉంది అని సూర్య పేర్కొన్నారు

# దివ్యాంగుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత

- **ప్రతి దివ్యంగుడు యూడీఐడీ కార్డులను పొందాలి..**
- **సదరం క్యాంపును పరిశీలించిన : కలెక్టర్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 28, (డీడీ9 వార్త)**

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, సేవల లభ్యతను, నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు, సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా వంటి రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందుగానే దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, సాంకేతిక సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, టాయ్‌లెట్స్, ర్యాంప్, వీల్‌చెయిర్ వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు అది బలమైన ఆధారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సీఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాలకు కేటాయించాలి

- **స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**
- **సిపిఐ (ఎంఎల్) డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, అక్టోబర్ 28, (డిడి9 వార్త)**

భద్రాద్రి పవర్ ప్లాంట్ సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి కేటాయించాలని, రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సమస్యలను పరిష్కరించాలని, మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు నిర్మాణం చేసి ప్రమాదాలు నివారించాలి. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు ప్రకటనలో తెలిపారు. మంగళవారం పై సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) ఆధ్వర్యంలో బి టి పి ఎస్ గేట్ ముందు ధర్నా నిర్వహించి బిటిపిఎస్, సిఈ బిచ్చన్నకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులు వస్తున్నా నిర్వాసిత గ్రామాలలో సరైన రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఒకప్పుడు పచ్చని పైరులతో, ప్రశాంత వాతావరణంలో ఉన్న నిర్వాసిత గ్రామాలు నేడు దుమ్ము, ధూళితో దర్శనమిస్తున్నాయన్నారు. వాతావరణ, పర్యావరణ కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు ఇన్ని సమస్యలతో ఇబ్బంది పడుతున్నా, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు అన్నారు. బిటిపిఎస్, సిఎస్ఆర్ నిధి కింద సుమారు 20 కోట్ల రూపాయలు ఇప్పటివరకు చెల్లించారు. కానీ ఈ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించకుండా దారి మళ్ళించడం వలన నిర్వాసిత గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. అదే విధంగా బీటీపీఎస్ నుండి మణుగూరు వరకు నిత్యం వందలాది బొగ్గు టిప్పర్లు తిరుగుతూ రోడ్డు గుంతల మయంగా, అస్తవ్యస్తంగా తయారై అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నా! దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. బిటిపిఎస్ లో భూములు కోల్పోయిన తర్వాత భూములపై ఆధారపడి ఉపాధి పొందే వ్యవసాయ కూలీల ఉపాధి పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు చిడెం నాగేశ్వరరావు, వజ్జా. శ్యామ్, కాయం. తిరుపతమ్మ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపందా) నాయకులు కురసం. రామకృష్ణ, ఇందారపు. వెంకట్ నర్సయ్య, అలవాల.సమ్మన్న, ముషిక. లక్ష్మణ్, రావులపల్లి ప్రభాకర్, సంజీవరెడ్డి, మిట్టపల్లి. రాజేందర్, ఎల్లు. లక్ష్మయ్య, రామచంద్రు,లక్ష్మి, సరోజన, భవాని, వెంకటమ్మ, ప్రసాదు, సురేష్, శివ, మైబురెడ్డి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.








# నందులచిలక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావుకు వినతి పత్రం

- **విద్యుత్, సీసీ రోడ్లు, ముట్ల వాగుపై వంతెన నిర్మాణానికి డిమాండ్**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 2 (డిడి9 వార్త)**

నందులచిలక గ్రామ పంచాయతీ లోని పలు కీలక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావుకు వినతి పత్రం సమర్పించారు. కరెంటు సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, ముఖ్యంగా ముట్ల వాగుపై బ్రిడ్జి నిర్మాణ అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని సందు రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా తయారయ్యాయని గ్రామస్థులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనికి తోడు, స్మశాన వాటికకు వెళ్లేందుకు సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

అదేవిధంగా, ముట్ల వాగుకు అవతల తమ పొలాలు ఉన్నాయని, ప్రస్తుతం వాగు ఐదు అడుగుల లోతులో ప్రవహిస్తుండటంతో పొలాల సాగు కోసం అటువైపు వెళ్లడానికి రైతులు ప్రాణాలను పణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయదారులకు ముట్ల వాగు ప్రమాదకరంగా మారిందని, ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయపడుతున్నామని తెలిపారు. కాబట్టి, ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు గారు చొరవ తీసుకుని ముట్ల వాగుపై వెంటనే వంతెన నిర్మించి, తమకు న్యాయం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిరుపతిరావుతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# చల్వాయి లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

- **ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో.......**

**గోవిందరావు పేట, అక్టోబర్28, డి డి 9 వార్త:**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో మంగళవారం పెద్దమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.2 రోజులు జరిగే ఈ పండగనువృద్ధులు పిల్లాపాపలతో,మహిళలు, ఘనంగా జరుపుకుంటారు..

మంగళవారం రోజున ప్రతి ఇంటి నుండి ఒక బిందె నిండా నీటి తో పోచమ్మ తల్లికి అభిషేకం చేస్తారు.

గౌరారం గడ్డ వద్ద గల పెద్దమ్మ తల్లి గుడి వద్ద బోనాలతో పసుపు కుంకుమ లతో మొక్కలు చెల్లించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఇలాగే పెద్దమ్మ తల్లికి మేము బోనాల సమర్పించుకుంటామని ముదిరాజ్ సంఘం కులస్తులు తెలిపారు. బోనాలు భక్తిశ్రద్ధలతో పూజించి పెద్దమ్మతల్లి అనుగ్రహాన్ని పొందుతారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కంకణాల నరసయ్య, కక్కు సుమన్, బండి రమేష్, మోటం సాంబయ్య, ముదిరాజు కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట**



**భద్రాచలం, అక్టోబర్ 28 డిడి9 వార్త**

రాష్ట్రంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 28 నుండి 30 వరకు భద్రాచలం డివిజన్ గిరిజన ప్రజలు, గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలని, భారత వాతావరణ శాఖ సూచించే సలహాలు, హెచ్చరికలను పాటించాలని ఆయన కోరారు.

**సబ్ కలెక్టర్ సూచనలు**

సాధ్యమైనంత వరకూ బయటకు వెళ్లకుండా ఉండటమే శ్రేయస్కరం. ముఖ్యంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్ వైపు అనవసరమైన దూర ప్రయాణాలను నివారించుకోవాలి. భారీ వర్షపాతం సమయంలో వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించరాదు.

వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండరాదు. వర్షంలో తడవకుండా, చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోవాలి. విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు, వైర్లు, మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి. శిథిలావస్థలో ఉన్న, పాడు పడిపోయిన ఇళ్లలలో నివసించకూడదు. మురుగునీటి కాల్వలు, కల్వర్టులకు దూరంగా ఉండాలి. వరద నీటిలో నడవకూడదు. వరద ప్రవహించే వాగులు, వంకలు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదు. ప్రజలందరూ సురక్షితంగా ఉండి స్థానిక అధికారులకు సహకరించాలని సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షా ల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **తుఫాన్ కారణంగా రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలి**
- **కోసిన వరి ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి..**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 28, డిడి9 వార్త**

జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్‌లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్‌కు కరెంట్ కట్ – ప్రజా సేవలకు అంతరాయం

- **సింగరేణి అధికారుల ఆగడాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు**



**పెద్దపల్లి, అక్టోబర్ 28 (డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్జీత్రీ అధికారుల ఆగడాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని, ప్రజల సేవలో పనిచేసే సంస్థలపై ఇలాంటి చర్యలు అన్యాయమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్ట్ ఆఫీస్ అనేది ప్రజల కోసం పనిచేసే అత్యవసర సేవా కేంద్రం. ఇక్కడ నుంచే సురక్ష జీవనజ్యోతి బీమా, ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్), వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్ల బదిలీలు వంటి ప్రభుత్వ సేవలు వేలాది గ్రామ ప్రజలకు అందించబడుతున్నాయి. ఇలాంటి కేంద్రానికి కరెంట్ సప్లై నిలిపివేయడం అనేది పూర్తిగా ప్రజా వ్యతిరేక నిర్ణయం. కరెంట్ లేకపోవడం వల్ల గత 15 రోజులుగా ఆఫీస్ పనితీరు పూర్తిగా స్తంభించిందని, గ్రామ ప్రజలు ఉపాధి హామీ వేతనాలు పొందలేకపోతున్నారని, బీమా పథకాలు నిలిచిపోయాయని తెలిపారు. కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టబడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

- వెంటనే పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్‌కు కరెంట్ సప్లై పునరుద్ధరించాలి.
- నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి.
- ప్రజా సేవా సంస్థలకు ఇలాంటి అవరోధాలు కలగకుండా భవిష్యత్తులో చర్యలు తీసుకోవాలి.

సింగరేణి అధికారులు ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేయాలని, పేదలు, కార్మికులు, సాధారణ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే దిశగా ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా సేవలను ఆపేసే అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలు ఒక్కటిగా నిలబడాల్సిన సమయం ఇది అని నాయకులు పిలుపునిచ్చారు.




# అశ్వాపురంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**


**అశ్వాపురం, అక్టోబరు 28 (డిడి 9 వార్త )**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖామాత్యులు, అభిమాన నాయకులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన శ్రేణుల సమన్వయంతో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు అంబరాన్నంటేలా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని, కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా, స్థానిక ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాలలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఎస్కే ఖదీర్, బట్టా సత్యానారాయణ, తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాదినేని రాంబాబు , మాజీ ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినులకు అవగాహన

- **సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అవసరం: ప్రిన్సిపల్ పద్మావతి**



**భద్రాచలం, అక్టోబర్ 28 (డిడి9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులకు నేడు మాదక ద్రవ్యాల వినియోగం మరియు వాటి దుష్పలితాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఏ. పద్మావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, యువత చైతన్యవంతులై ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, స్త్రీ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ మాదక ద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాల గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ వ్యసనం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ బంధాలు మరియు సామాజిక జీవితం ఎలా నాశనమవుతాయో తెలియజేశారు. డి.హెచ్.ఇ.డబ్ల్యూ. కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిస్తే తక్షణమే డయల్ 100, 14446, 1908 నంబర్లకు తెలియజేయాలని కోరారు. అలాగే, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన ఎన్.డి.పి.ఎస్. చట్టం గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినులకు స్లోగన్ రైటింగ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. అనంతరం, అందరితో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటార్ రవి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# గత పాలకుల హయాంలో రాష్ట్రంలో విధ్వంసం

**భూపాలపల్లి అక్టోబర్ 28 (డిడి 9 వార్త )**



గత టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలలో విధ్వంసం కా గా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుత ప్రజా పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింప చేస్తున్నామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ అన్నారు.

మంగళవారం నాడు ఆయన జిల్లాలోని గణపురం రిజర్వాయర్ లో 21 లక్షల 21 వేల రూపాయల విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్, మత్స్య సహకార సంఘాల చైర్మన్లు తదితరులతో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత పాలకుల హయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి శాసనసభ్యుడు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయక గెలిచిన రెండు సంవత్సరాలలో సుమారు 450 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్ట మొదటిసారి మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి 80 వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. యువత మత్తు వదిలి గ్రౌండ్ బాట పట్టాలని జిల్లాలో క్రీడా మైదానాలు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఘనపురం చెరువులో 770 మంది మత్స్యకారులు సభ్యులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరం 7.50 లక్షలు చేప పిల్లలు పోయాల్సి ఉండగా లక్ష మాత్రమే పోసారని అవినీతి జరిగిందని, తాను శాసన సభలో కూడా ప్రస్తావించానని విచారణ నిర్వహించి బాధ్యులైన అధికారు లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం 14.50.లక్షల చేప పిల్లలు పోసినట్లు తెలిపారు. 2000 మంది మత్స్యకారుల కుటుంబాలు ఉన్నాయని కుటుంబాలకు ఫంక్షన్ హాలు నిర్మించాలని మంత్రిని కోరగా తక్షణమే 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 58,000 ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎ మత్స్య సహకార సంఘాల చైర్మన్లు రాజు, మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి, పిఏ సిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, జిల్లా మత్స్య శాఖ అధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# అంబరాన్నంటిన పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **భద్రాచలంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, అన్నదానం, బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, అక్టోబర్ 28 (డిడి9వార్త)**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఈ వేడుకల్లో చురుగ్గా పాల్గొన్నారు.

భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, రత్నం రమాకాంత్ గారి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా కేక్ కటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు గారు కూడా పాల్గొన్నారు.

**- పట్టణం లో బారి బైక్ ర్యాలీ**

అనంతరం, ఎండి జిందా, ఎండి నవాబ్ గారి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు జెండా ఊపి ఈ బైక్ ర్యాలీని ప్రారంభించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు గారు, టీపీసీసీ మెంబర్ బుడగం శ్రీనివాస్ గారు యువతతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

**రక్తదానం, అన్నదానం**

అనంతరం గిరిజన అభ్యుదయ హాల్‌లో ఎండి జిందా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వారి సోదరుడు ఎండి నవాబ్ రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.మంత్రి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు తన చేతుల మీదుగా హాస్పిటల్‌లోని వివిధ ప్రాంతాల నుంచి చికిత్స నిమిత్తం వచ్చిన పేషెంట్లకు, వారి కుటుంబ సభ్యులకు, స్థానికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.



# ఎంపీడీవో వరుణ్ కుమార్‌కు పాత్రికేయుల సత్కారం

**డిడి 9 వార్త గోవిందరావుపేట**

మండల ప్రజా పరిషత్‌కి నూతనంగా పదవిలో చేరిన ఎంపీడీవో వరుణ్ కుమార్‌ను స్థానిక పాత్రికేయ మిత్రులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వరుణ్ కుమార్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి పాత్రికేయులు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సత్కార కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# చట్టాలు ప్రజలకు నేస్తాలు

- **సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు**

**(అక్టోబర్ 28 డి డి 9 వార్త నిజామా-బాద్)**

ప్రజల ప్రగతి, సంక్షేమం, అభివృద్ధి కోసం శాసన వ్యవస్థలు చేసే చట్టాలు, ప్రజలకు నేస్తాలుగా నిలబడతాయని నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు తెలిపారు. నిజామాబాద్ నగరంలోని "వర్డ్" (వుమెన్ ఆర్గనైజేషన్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్) స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన క్షేత్రస్థాయి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. గ్రామాలలో భూ సంబంధిత వివాదాలను న్యాయసేవ సంస్థ ద్వారా కానీ, న్యాయవాదుల ద్వారా కానీ రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవడం వలన చట్టబద్ధమైన విలువ ఉంటుందని, చట్టపు రూపు తీసుకురాగలరని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న వారికి ప్రజా సమూహాల సమస్యల చిట్టా తెలుస్తుందని, అవి అన్నీ న్యాయ పరిధిలో పరిష్కరించే అవకాశాలే ఎక్కువ అని జడ్జి ఉదయ్ భాస్కర్ రావు అన్నారు. గట్టు పంచాయతీ, కుటుంబ వివాదాలు, భార్యభర్తల మధ్య తగాదాలు ఏవైనా చట్టాల ద్వారా దీర్ఘకాలిక ముగింపును కోరుకోవడానికి ప్రజలను ప్రేరేపించాలని సూచించారు. గృహహింసకు సంబంధించిన సమస్యలు చాలా వరకు ఇరుపక్షాలు రాజీపడడానికి అవకాశం ఉన్నవేనని ఆయన స్పష్టం చేశారు.

న్యాయ వివాదాలను చట్ట పరిమితులలో పరిష్కరించుకోవడానికి న్యాయార్థులను చైతన్యవంతులను చేయాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు. సదస్సులో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ భీమా కంపెనీలలో వ్యక్తిగత భీమా, గ్రూప్ భీమా చేయడం వలన పౌరులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పోస్టల్ బీమా, కార్మిక బీమా పథకాలు వ్యక్తులను ఆర్థికంగా ఆదుకునే వనరులని ఆయన అన్నారు. ఈ సదస్సుకు న్యాయవాది ఆశ నారాయణ సందానకర్తగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో వర్డ్ సిబ్బంది రాణి, కిరణ్మయి, విజయ్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి హరీష్ రావు కి పితృవియోగం

- **నివాళులర్పించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**మంగపేట, అక్టోబర్ 28డీడీ 9వార్త**

మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. హైదరాబాదులో హైదరాబాదులోకింగ్స్ విల్లాస్ నివాసంలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఆత్మ శాంతించాలని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్ తాటి కృష్ణయ్య ఎండి వలీ బాబా చిట్టి మల్ల సమ్మయ్య సాని కొమ్మ ఆదిరెడ్డి ముడుతనపల్లి మోహన్ యలవర్తి శ్రీనివాసరావు కవ్వం పెల్లి బాబు ఓదెలు ఎండిఅంకుష్ చిన్ని కృష్ణ ఎండి ఫక్రుద్దీన్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోడు సాగుదారులందరికీ వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలి – సిపిఎం

**దుమ్ముగూడెం, అక్టోబర్ 28 (డిడి9 వార్త)**

పోడు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకూ తక్షణమే హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద నల్లబెల్లి పంచాయతీ సంగెం గ్రామంలో కొన్నే రాములు అధ్యక్షతన జరిగిన గ్రామ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోడు భూముల పట్టాల పంపిణీ సమయంలో అనేకమంది సాగుదారులకు పత్రాలు రాలేదని, వారందరికీ ఇప్పుడు ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. 2004లో మీడియం బాబురావు నాయకత్వంలో యూపీఏ1 ప్రభుత్వం ఆమోదించిన అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు.ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించి కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మరోవైపు, ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు, ఇంకా రేషన్ కార్డులు రాని వారికి వాటిని అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, ఉబ్బ నాగరాజు, మడకం జోకయ్య, సోయం సమ్మయ్య, సోయం విజయలక్ష్మి, పరిశిక రామకృష్ణ, పరిశిక వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

- **నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తప్పవు..**
- **గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలి**
- **డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి**
- **జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు వీడియో కాన్ఫరెన్స్..**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 28, (డిడి9 వార్త)**

కేసుల దర్యాప్తు విషయంలో జాప్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎస్పీ రోహిత్ రాజు అధికారులకు సూచించారు. గురువారం ఆయన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్‌డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి జిల్లాలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి కోసం బిందెలతో ధర్నా

- **ఇరవై రోజులుగా దాహార్తి తో అల్లాడుతున్న వాజేడు వాసులు**
- **బిందెలు, కుండలతో రోడ్డెక్కిన మహిళలు**
- **బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన**
- **మిషన్ భగీరథ పైపులు ఉన్నా నీళ్లు రావడం లేదు" అంటూ ఆవేదన**

**వాజేడు అక్టోబర్ 28 (డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలో గత ఇరువై రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కొరతతో విసిగిపోయిన మహిళలు, గ్రామ ప్రజలు బిందెలు, కుండలు చేతబట్టి ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా బిఆర్ఎస్ అధ్వర్యం లో ఆందోళన నిర్వహించారు

ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుల పెనుమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంత అభివృద్ధి చెందిన తర్వాత కూడా నీళ్ల కోసం రోడ్డెక్కడం కాంగ్రెస్మిషన్ భగీరథ పైపులు ఉన్నా, నీళ్లు రావడం లేదు" అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పథకం కింద గ్రామాలకు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని, గత ఇరువై రోజులుగా ఒక్క చుక్క నీరు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాజేడు మండలంలోని నీటి సరఫరా మోటార్ పాడైపోవడంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎం పి ఓ శ్రీకాంత్ నాయుడు ఆందోళన స్థలానికి చేరుకుని ప్రజల సమస్యలను విన్నారు.



తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించకపోతే, మరింత పెద్ద స్థాయిలో ఆందోళనకు దిగుతామని మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షుడు ముడిగ తిరుపతి యాదవ్ ,,సిరుమర్తి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కల్లూరు సతీష్, వెంకట్ రెడ్డి, మీనయ్య ,సాయి,ఎట్టి పాపారావు మరియు మహిళలు జంపాల దేవి, తంగిళ్ళపల్లి ,రమాదేవి శారద ,అనసూర్య, వెంకట నర్స్ తదితరులు పాల్గొన్నారు



# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు అన్నదానం


**భద్రాచలం అక్టోబర్ 28 డిడి9 వార్త**

రాష్ట్ర మంత్రివర్యులు, ప్రజాభిమాన నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను భద్రాచలంలో ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. భద్రాచల పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన కోటేష్ గారి సారథ్యంలో వృద్ధుల కొరకు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను వృద్ధులకు స్వయంగా



వడ్డించారు. గత కొన్ని సంవత్సరాలుగా శీనన్న జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో దొడ్డిపట్ల కోటేష్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదల పక్షపాతిగా, వారి అభ్యున్నతిని ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను వృద్ధులు, పెద్దవారి మధ్య జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ వృద్ధాశ్రమాల్లో ఉన్న ప్రతి ఒక్కరి ఆశీస్సులు శీనన్నకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. తాము కూడా ఆయన బాటలో పేదలకు సహాయపడేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు సరెళ్ళ నరేష్, రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణ మూర్తి, సరేళ్ళ వెంకటేష్, ఆర్.జి సోషల్ మీడియా కొత్త శ్రీనివాస్, నిట్ట రాజు, ఎండి జిందా, గాడి విజయ్, బీమవరపు వెంకట్ రెడ్డి మరియు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అర్చకుని నివాస గృహ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

**భద్రాచలం, అక్టోబర్ 28 (డిడి9 వార్త):**

భద్రాచలం పట్టణంలోని గోల్డ్ స్మిత్ కాలనీలో వెలసిన శ్రీ గోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో తలపెట్టిన అర్చకుని నివాస గృహ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యుడు శ్రీ అనుగోజు నరసింహ చారి ముందుకు వచ్చి లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధికి, అర్చకుని నివాస గృహ నిర్మాణానికి తోడ్పాటునందించాలనే సదుద్దేశంతో ఆయన ఈ విరాళాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా, ఆలయ కమిటీ సభ్యులు దాత నరసింహ చారిని శాలువాతో ఘనంగా సన్మానించి, వారి దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ అనుగోజు నాగభూషణ చారి, శ్రీ హరినాథ్ లతో పాటు కమిటీ సభ్యులు శ్రీ బొడ్డోజ శ్రీను, శ్రీ బండారు రమణయ్య, శ్రీ ఆకుల రామారావు, శ్రీ సప్పిడి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ అనుగోజు మధు, ప్రధాన కార్యదర్శి శ్రీ అప్పారి రాము, శ్రీ ఇల్లా సత్యనారాయణ, శ్రీ కడార్ల రాము, శ్రీ ఇల్లా దుర్గారావు, శ్రీ అరటి కట్ల రాము, శ్రీ వేల్పుకొండ సత్తిబాబు, మరియు దాత నరసింహ చారి కుమారులు శ్రీ అనుగోజు వినోద్ కుమార్, శ్రీ ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నరసింహ చారిని అభినందించారు. ఈ విరాళం ఆలయ అభివృద్ధి పనులకు మరింత ఊతమిస్తుందని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 73 ఏళ్ల వయసులో అద్భుతం

- **హిమాచల్ ఫెడరేషన్ కప్‌కు భద్రాచలం క్రీడాకారుడు ఎంపిక**

**భద్రాచలం అక్టోబర్ 28 డిడి9 వార్త**

పవర్ లిఫ్టింగ్ క్రీడలో వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ, 73 ఏళ్ల వయస్సులో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డి.వి. శంకర్రావు అరుదైన ఘనత సాధించారని జిమ్ నిర్వాహకులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో నవంబర్ 2 నుంచి 6 వరకు జరగనున్న పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ పోటీలకు ఆయన ఎంపికయ్యారు ఈ విషయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్



అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.వి. రామిరెడ్డి తెలిపారు. ఇటీవల కేరళలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో శంకర్రావు నాలుగు బంగారు పతకాలు సాధించడంతో ఈ జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్‌కు అర్హత సాధించారు.

ఈ సందర్భంగా, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ వయసులో నాలుగు బంగారు పతకాలు సాధించి, ఫెడరేషన్ కప్‌కు ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని అభినందించారు. సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి. రామిరెడ్డి, ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ శిక్షణ వలనే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు.

ఈ అభినందన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జి.వి. రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .



# వాజేడు జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీలు

**వాజేడు అక్టోబర్ 28 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని జాతీయ రహదారి 163పై పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రాత్రివేళ వాహనాలను ఆపి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు తనిఖీల సమయంలో అనుమానాస్పద వాహనాలను ఆపి, వాటిలో ఉన్న సామగ్రిని సరిచూసారు. భద్రతా దృష్ట్యా సాయుధ పోలీసు సిబ్బంది ని కూడా మోహరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సతీష్ హెచ్చరించారు. జాతీయ రహదారి మీదుగా రాకపోకలు సజావుగా సాగుతున్నప్పటికీ, ప్రజల భద్రత కోసం ఇటువంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.






# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర రొయ్యూర్యారు

**ఏటూరు నాగారం , అక్టోబర్ 28 డీడీ9 వార్త**

ఏటూరు నాగారం లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందుల్లో జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించి , ఆరోగ్య మహిళ కార్యక్రమానికి ఆరోగ్య సమస్యలతో వచ్చిన మహిళల ను వారికి అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమానీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు ఆరోగ్య మహిళా ఆరోగ్య కార్యక్రమం ప్రాముఖ్యతను గ్రామస్థాయిలో మహిళలకు క్యాన్సర్ థైరాయిడ్ మధుమేహము రక్త పోటు రక్తహీనత మొదలగు ఆరోగ్య సమస్యలకు ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పరీక్షలు చేసి చికిత్స అందజేస్తామని అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. వైద్య పరీక్షల అనంతరం రక్త పరీక్షలు కొరకై రక్త నమూనాలను సేకరించి టీ హబ్బు పంపించాలని తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉంటే ములుగు జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేయాలని వైద్యాధికారినీకి సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం రిజిస్టర్లు రికార్డులను మరియు రిపోర్లను పరిశీలించి ,ఇబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ,గర్భిణీ స్త్రీల నమోదు 100% చేయాలని, బర్త్ ప్లానింగ్, ఐరన్ పోలిక్ టాబ్లెట్ల వివరాలను ఎంసిఎచ్ పోర్టల్ లో నమోదు చేయాలని , దీనితోపాటు అన్ని ఆరోగ్య జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100% చేయాలని , లేని ఎడల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి మరియు పోషకాహార ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ జిల్లా వ్యాధినిరోధక టీకాల నియంత్రణాధికారి డాక్టర్ రణధీర్ రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సుమలత మానిటరీ సూపర్వైజర్ సురేష్ బాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించండి

- **ఇంటర్ ప్రత్యేక అధికారి ఒడ్డెన్న ఆదేశం**

నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 28 (డిడి9 వార్త):

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి తక్షణమే ప్రత్యేక తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న అధ్యాపకులను ఆదేశించారు. వర్ని, కోటగిరి, బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మధుమలాంచ జూనియర్ కళాశాలలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థుల విద్యాభ్యాసంపై ఆరా తీశారు. అనంతరం ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పాఠాలను విని విజ్ఞానాన్ని సంపాదించడంలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి అదనపు తరగతులు నిర్వహిచి సామర్థ్యాలను మెరుగుపరచాలని తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు నవంబర్ నెలలో సిలబస్ పూర్తి చేసి, ప్రాక్టికల్స్‌కు సిద్ధం చేసేలా ప్రిన్సిపాల్‌లు చర్యలు తీసుకోవాలని ఒడ్డెన్న ఆదేశించారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపైనే ఉందని, ప్రతి ఒక్కరూ వృత్తి నిబద్ధతతో పనిచేసి వృత్తి ధర్మాన్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు. ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని సివిల్, ఎలక్ట్రికల్, ఫర్నిచర్ మరమ్మతులను పూర్తి చేయాలని, అలాగే ప్రయోగశాలల కోసం కేటాయించిన నిధులతో ప్రాక్టికల్స్‌కు అవసరమైన మెటీరియల్‌ను వెంటనే సమకూర్చుకోవాలని ఆదేశించారు. నిధుల వినియోగంపై ధ్రువీకరణ పత్రాలను డీ.ఐ.ఈ.ఓ. కార్యాలయంలో అందజేయాలని సూచించారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ మాట్లాడుతూ...ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా విద్యార్థుల అటెండెన్స్ పటిష్టంగా ఉండేలా ప్రిన్సిపాల్‌లు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న యుడైస్, అపార్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అధ్యాపకులు హెచ్.ఆర్.ఎం.ఎస్. పోర్టల్ ద్వారానే సెలవు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ ద్వారానే టీచింగ్ డైరీని నమోదు చేయాలని ఆదేశించారు.

నవంబర్ మొదటి వారంలో పరీక్ష ఫీజుల తేదీలను ఇంటర్ బోర్డు ప్రకటిస్తుందని, కావున విద్యార్థులను చదువుపై శ్రద్ధ వహించేలా కృషి చేయాలని అన్నారు. గత సంవత్సరం అమలు చేసిన 90 రోజుల ప్రణాళికను ఈసారి కూడా అమలు చేసే అవకాశం ఉందని తెలియజేశారు.

ఈ సమావేశంలో వర్ని, కోటగిరి, బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు మరియు మధుమలాంచ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు







# ప్రాణదాతలైన పోలీసులు

- **బోధన్‌లో పోలీస్ అమరవీరుల స్మారకార్థం రక్తదానం**

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 28 (డిడి9 వార్త):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సామాజిక సేవకు తమ నిబద్ధతను చాటుతూ బోధన్ పట్టణ పోలీసులు భారీ రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆవరణలో మంగళవారం నిర్వహించారు.

ఈ శిబిరాన్ని సీఐ వెంకటనారాయణ స్వయంగా రక్తదానం చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బోధన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ మాట్లాడుతూ... పోలీస్ విభాగం కేవలం శాంతిభద్రతలకే కాకుండా ప్రజల సంక్షేమం కోసం సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటుందని స్పష్టం చేశారు. రక్తదానం అనేది ప్రాణదానమని ఈ మహత్తరమైన సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రక్తదానం యొక్క మహత్తును వివరించారు. పోలీసు సిబ్బందితో పాటు స్థానిక యువత పెద్ద సంఖ్యలో రక్తదానంలో పాల్గొనడాన్ని ఆయన అభినందించారు. పట్టణ యువత ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా స్పందించి, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం పోలీసు విభాగం యొక్క సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి, సునీల్, హబీబ్, మహేష్, రమాదేవి, చంద్రమోహన్‌తో పాటు పలువురు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలపై ఆసక్తి ఉన్న యువతకు అద్భుత అవకాశం

- **బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు**

**వెంకటాపురం, అక్టోబర్ 28 (డి డి9 వార్త)**

స్పోర్ట్స్‌పై ఆసక్తి కలిగిన యువతకు కేంద్ర ప్రభుత్వం అండతో ఓ అద్భుతమైన అవకాశం లభించింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యువ భారత్ వరంగల్ కేంద్రం నిర్వహిస్తున్న వెంకటాపురం, వాజేడు మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కోసం 15 నుండి 29 సంవత్సరాల యువతను ఆహ్వానించారు. ఈనెల 28, 29 తేదీలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు ఎలాంటి ఉండదని వారు స్పష్టం చేశారు. ఈ క్రీడా పోటీలు ఈ నెల 30, 31 తేదీలలో వెంకటాపురం కాఫెడ్ గ్రౌండ్‌లో రెండు రోజులపాటు జరుగనున్నాయని మాజీ బ్లాక్ కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ గారు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "క్రీడల ద్వారా యువతలో శారీరక సామర్థ్యం, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయి. ఈ అవకాశాన్ని రెండు మండలాల యువత సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

**క్రీడా విభాగాలు ఈ విధంగా ఉంటాయి:**

గ్రూప్ ఈవెంట్‌లు:

1. పురుషులకు వాలీబాల్ (7 సభ్యుల జట్టు)
2. మహిళలకు టగ్ ఆఫ్ వార్ / తాడు గుంజే ఆట (8 సభ్యుల జట్టు)

/// వ్యక్తిగత ఈవెంట్‌లు

3. పురుషులకు అథ్లెటిక్స్ (100 మీటర్ల పరుగు)
4. మహిళలకు అథ్లెటిక్స్ (100 మీటర్ల పరుగు)
5. పురుషులకు బ్యాడ్మింటన్ (సింగిల్స్)
6. మహిళలకు బ్యాడ్మింటన్ (సింగిల్స్)

గెలుపొందిన వారికి ట్రోఫీ, మెడల్, అభినందన పత్రం, రన్నర్స్‌కి మెడల్, అభినందన పత్రం, మరియు ప్రోగ్రాంలో పాల్గొన్న వారందరికీ పార్టిసిపెంట్ సర్టిఫికెట్‌లు అందజేయబడతాయి. అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి అని నవీన్ యాదవ్ గారు తెలిపారు. ఇతర వివరాలకు నంబర్ లకు 95537 82024, 70133 46852 సంప్రదించగలరని తెలిపారు.

# భద్రాచలంలో 108, 102 వాహనాలపై జీవీకే క్వాలిటీ డిపార్ట్‌మెంట్ ఆడిటర్ విస్తృత తనిఖీలు

- **108 అంబులెన్స్ లో అన్ని వైద్య పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి .**
- **రోగులపట్ల స్నేహబావంతో ఉండాలి**

**భద్రాచలం, అక్టోబర్ 28 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 108, 102 అంబులెన్స్ సేవల్లో నాణ్యత, అప్రమత్తత అత్యవసరమని హైదరాబాద్ జీవీకే కంపెనీ క్వాలిటీ డిపార్ట్‌మెంట్ ఆడిటర్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన భద్రాచలం, పరిసర ప్రాంతాల్లోని 108 అంబులెన్సులు, 102 అమ్మ ఒడి వాహనాల పనితీరు, నిర్వహణపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 108 అంబులెన్స్‌లలోని వైద్య పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా, అప్రమత్తంగా ఉంచుకోవాలని, రోగుల అవసరాలకు వెంటనే వాటిని వినియోగించాలని సూచించారు. అత్యవసర కాల్ వచ్చిన వెంటనే 30 సెకండ్లలోపు అంబులెన్స్ కదలిక ప్రారంభం కావాలని కచ్చితమైన ఆదేశం ఇచ్చారు. అలాగే, అంబులెన్స్ సిబ్బంది రోగులతో స్నేహభావంతో, దయతో వ్యవహరించాలని తెలిపారు. ఈ తనిఖీలలో భద్రాచలం, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, జానంపేట, దుమ్ముగూడెం, చర్ల ప్రాంతాలకు చెందిన 108 వాహనాలు, 102 అమ్మ ఒడి వాహనాల స్థితిగతులను, వాటిలోని పరికరాల నిర్వహణను, అందులో పనిచేసే ఉద్యోగస్తుల విధి విధానాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

**ప్రతి ఒక్కరికీ 108 సేవలు అందాలి:**

అంబులెన్స్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, అత్యవసర 108 సేవలు ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చూడాలని వెంకటేశ్వర్లు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆడిటర్ వెంకటేశ్వర్లుతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈఎంఈ మనోహరాచారి, 108, 102 అంబులెన్సుల సిబ్బంది పాల్గొన్నారు.





# మహా అన్నదాన కార్యక్రమం

**చర్ల, అక్టోబర్ 28 (డిడి 9 వార్త)**

చర్ల లోని ఆయిల్ బంక్ ఏరియాలో ఈరోజు శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం లో కార్తీకమాసం మొదటి మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు మంచిరాజు వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్ర మాసంలో భక్తులు ముఖ్యంగా మహిళలు భక్తిశ్రద్ధలతో, నిష్టతో ఉపవాసాలు చేస్తూ పూజలు నిర్వహిస్తారు. ఈ పవిత్ర కార్తీకమాసం శివునికి ఎంతో ప్రీతికరమైన మాసం కావున భక్తులు తెల్లవారుజామునే నిద్రలేచి దేవాలయాలకు వెళ్లి దీపాలు వెలిగించి వారి ఇష్టదైవాలను ప్రార్థించి పూజలు నిర్వహిస్తారు. ఈ మాసంలోనే ఎక్కువ మంది భక్తులు అయ్యప్ప మాలలు ధరిస్తారు. ఈ మాసంలో ఆలయ ప్రాంగణాలు మొత్తం దీపాలతో అలంకరిస్తారు. ఆ దీపాల వెలుగులో ఆలయాలు శోభాయమానంగా వెలుగులు విరజిమ్ముతు ఎంతో రమణీయంగా కనిపిస్తాయి. ఈ ప్రత్యేక పూజల్లో మరియు అన్నదాన కార్యక్రమంలో అశేష భక్త జనం పాల్గొని ఆ అభయాంజనేయ స్వామిని కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని ప్రసాదించమని ఆ స్వామిని కోరుకున్నారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించి ఆయన సేవలో

# చలో హైదరాబాద్ చలో ఇందిరా పార్క్

- **ప్రస్తుతం వున్న 27% బీసీ రిజర్వేషన్ సాధించడంలో బీఎస్పీ కీలక పాత్ర పోషించింది**
- **నేటి 42% బీసీ రిజర్వేషన్ పోరాటానికి బీఎస్పీ కట్టుబడి వుంది**
- **నవంబర్ 1 న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరగనున్న ధర్నా ప్రదర్శన ను జయప్రదం చెయ్యండి బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్**

**చర్ల, అక్టోబర్ 28 ( డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం లో ఈ రోజు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ మాట్లాడుతూ ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే నినాదం తో పుట్టిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని ఆయన అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నవంబర్ 1 న బహుజన సమాజ్ పార్టీ చేపట్టనున్న (విశాల ధర్నా ప్రదర్శన) కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. ప్రస్తుతం వున్నా 27% బీసీ రిజర్వేషన్ సాధించడంలో బహుజన్ సమాజ్ పార్టీ కీలకపాత్ర పోసించిందని అయన తెలిపారు. నేటి 42% బీసీ రిజర్వేషన్ పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి వుందని అయన తెలిపారు. హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నవంబర్ 1న బీఎస్పీ పార్టీ చేపట్టనున్న ధర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యాలని అయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోశాధికారి బాషా, ఈసీ మెంబర్ గుర్రాల విజయ్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి పవన్ కుమార్, ఉప్పరి గూడెం ఎంపీటీసీ అభ్యర్థి సోయం శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.







# రోటరీ' ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం కు అపూర్వ స్పందన!

- **300 మందికిపైగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు**
- **క్యాన్సర్‌పై అవగాహన కోసం పట్టణంలో భారీ వాక్‌థాన్ ప్రదర్శన**

**భద్రాచలం, అక్టోబర్ 28 (DD 9 వార్త):**

రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో, 141 BN CRPF సహకారం, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ భాగస్వామ్యంతో నిర్వహించిన మెగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం భారీ విజయవంతమైంది. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని తొలగించి, ప్రాథమిక వైద్య సదుపాయాలను పేద ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఈ శిబిరం పేదలకు వరం**

దూర ప్రయాణ ఖర్చుల భారం తగ్గించిన రోటరీ హైదరాబాద్ లాంటి దూరప్రాంతాలకు వెళ్లి క్యాన్సర్ పరీక్షలు చేయించుకునే ఆర్థిక స్థోమత లేని భద్రాచలం ఏజన్సీ పేద ప్రజలకు ఈ శిబిరం గొప్ప అవకాశాన్ని కల్పించింది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, చికిత్సకు మార్గం సుగమం చేయగలిగినందుకు రోటరీ గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ శిబిరంలో భద్రాచలం నలుమూలల నుండి వచ్చిన సుమారు 300 మందికి పైగా పురుషులు మరియు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

**క్యాన్సర్‌పై అవగాహన వాక్‌థాన్- పట్టణంలో భారీ ప్రదర్శన**

శిబిరంలో భాగంగా, మంగళవారం ఉదయం 141 BN CRPF క్యాంప్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాన్సర్ అవగాహన కల్పిస్తూ భారీ వాక్‌థాన్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సుమారు 300 మంది రోటేరియన్లు, సిఆర్పిఎఫ్ సిబ్బంది, హాస్పిటల్ టీమ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని, క్యాన్సర్ నివారణ సందేశాన్ని బలంగా వినిపించారు. శిబిరంలో నిర్వహించిన ముఖ్య పరీక్షలు బసవతారకం హాస్పిటల్ నిపుణుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో అనేక కీలక పరీక్షలు చేశారు: క్యాన్సర్ ప్రభావాన్ని తేలిగ్గా అంచనా వేసే ఆరోగ్య పరీక్షలు , మహిళలకు PAP స్మియర్ పరీక్ష , క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్ మరియు మామోగ్రఫీ అల్ట్రాసౌండ్ మెడా ,ఉదరం మరియు మూత్రపిండాల అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్‌రే ఛాతీ ,మధుమేహ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణకు CRPF ప్రత్యేక మద్దతు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో CRPF కమాండెంట్ రితేష్ ఠాకూర్ గారు మరియు 141 BN CRPF సెకండ్ ఇన్ కమాండెంట్ ప్రీతమ్ మేడం గారు అందించిన అపారమైన మద్దతుకు రోటరీ క్లబ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్: రోటరీన్ వి. వరలక్ష్మి ,సెక్రటరీ: రోటరీన్ CA పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర ,కోశాధికారి: రోటరీన్ పి. హరి ప్రసన్న కుమార్ అసిస్టెంట్ గవర్నర్: రొటేరియన్ పి. శ్రీ మహా లక్ష్మి ,ప్రెసిడెంట్ ఎలెక్ట్: రోటరీన్ షేక్ అజీమ్ , ప్రోగ్రాం చైర్మన్‌లు: రోటరీన్ డా.ఎం.రామకృష్ణ, రోటరీన్ డా.శ్రీకాంతి సూరపనేని పాస్ట్ ప్రెసిడెంట్లు సహా రోటరీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై రాధ హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

- **డివిజన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహణ!**
- **అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి - ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్**

**భద్రాచలం, అక్టోబర్ 28 (డిడి9 వార్త):**



స్థానిక రాధా హాస్పిటల్ సిబ్బందికి భద్రాచలం డివిజన్ ఫైర్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఈరోజు అగ్ని ప్రమాదాల నివారణ మరియు అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది.

హాస్పిటల్ వంటి సున్నితమైన ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రాణ నష్టం జరగకుండా ఆస్తి నష్టాన్ని తగ్గించడానికి ఏం చేయాలనే అంశాలపై శ్రీనివాస్ గారు సిబ్బందికి వివరించారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ సిలిండర్‌ను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు భవనం లోపల నుండి రోగులను సురక్షితంగా బయటకు ఎలా తరలించాలి అనే అంశాలను క్షుణ్ణంగా వివరించడంతో పాటు, ప్రయోగాత్మకంగా (మాక్ డ్రిల్) చేసి చూపించారు.

ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ప్రతి చిన్న మెలుకువను కూడా హాస్పిటల్ సిబ్బందికి అర్థమయ్యే రీతిలో ఆయన వివరించారు. ఇలాంటి శిక్షణలు సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, అత్యవసర సమయాల్లో వేగంగా, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈఓ డాక్టర్ కే. అలీనా శాంతి, ఎండి ఎస్. రాజేష్, కే. అబ్రహం మరియు డాక్టర్ ఎం. సాయి మోహన్ యాదవ్ తో పాటు హాస్పిటల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణను విజయవంతం చేశారు. హాస్పిటల్ భద్రతకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ అలీనా శాంతి ఈ సందర్భంగా తెలిపారు.

# తెలంగాణ జాగృతే ఈ రాష్ట్రం లో ప్రధాన ప్రతి పక్షం



- **డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**

**వరంగల్,అక్టోబర్ 28,(డిడి9 వార్త):**

రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం స్థబ్దత నెలకొని ఉందని, ప్రధాన ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను విస్మరించాయని తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ జాగృతి కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు . ప్రజల వాస్తవ సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ సైలెంట్ రాజకీయాలు సాగుతున్న వేళ, ప్రజల కోసం నిత్యం పోరాడుతున్న శక్తి కవిత అక్క నాయకత్వంలోని తెలంగాణ జాగృతి అని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 8, 9 తేదీల్లో కల్వకుంట్ల కవిత వరంగల్, హన్మకొండ జిల్లాల్లో 'జనం బాట' కార్యక్రమం ద్వారా ప్రజల మధ్య పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలు, మేధావులు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులను కలిసి సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై మేధోమధనం జరపనున్నారని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. సామాజిక తెలంగాణ సాకారంకై, ప్రతినిధ్యం దక్కని కులాలను చట్ట సభల్లోకి తీసుకురావాలన్న లక్ష్యంతో తెలంగాణ జాగృతి కొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టబోతోందని ఆయన వెల్లడించారు.

తదుపరి మాట్లాడుతూ, తెలంగాణకు రావాల్సిన విభజన హామీలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. బీజేపీ ఎంపీలు ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే బాధ్యతను మరచిపోయారని, కాంగ్రెస్ పార్టీకి ఉన్న 8 మంది ఎంపీలు కూడా కేంద్రంపై ఎలాంటి ప్రతిపక్ష ధోరణి చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నది కవిత అక్క నాయకత్వమని, సామాజిక తెలంగాణ దిశగా జాగృతి చేపట్టిన జనం బాట ఉద్యమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.